## ఇంద్రధనుస్సు

### హిట్లర్ గొంతు



### చర్చిల్ యింట్లో హిట్లర్ కంఠ ధ్వని

ఇంగ్లాండ్‌లో చాలాకాలం క్రితం నివసించిన విన్‌స్టన్ చర్చిల్ ఇల్లు అయిన చార్ట్‌వెల్‌లో ఆయన గురించి ప్రదర్శన చూపెడుతున్నారట. ఈ సందర్భంగానే హిట్లర్ మాట్లాడిన మాటలనుకూడా విని పిస్తారట. హిట్లర్ మాట్లాడిన మాటలు వినడానికి జనం విరగబడుతున్నారు.

### అరుపులో ప్రపంచ రికార్డు

**ఇంగ్లాండ్**కు చెందిన గ్రేసియర్ హాల్ అనే గాయకురాలు అరుపులో ప్రపంచ రికార్డు సృష్టించిందట! ఆమె 108.7 డెసిబుల్స్‌గల అరుపు అరిచి యింతకు ముందు అరచిన 95 డెసిబుల్స్ రికార్డ్‌ని అధిగమించింది.

### మొక్కలూ వైద్యులే

**తమకు** సంప్రాప్తమయ్యే తెగులు వ్యాధుల్ని నిరోధించే శక్తి ప్రతి మొక్కా కలిగివుంటుంది. వ్యాధుల్ని కొంతవరకు అదుపులో పెట్టుకోగలవు. మొక్కలలో అమరివుండే ఈ జీవశక్తిని గూర్చి సోవియట్ శాస్త్రజ్ఞులు చేసిన ప్రయోగాలవల్ల మొక్కజొన్న, గోధుమ, సూర్యకాంతి మొక్కల స్వయం చికిత్సా రహస్యాలు వెల్లడయ్యాయి.

### దిగంబర ఆర్టిస్ట్

**అమెరికాకు** చెందిన కరొలీస్కీన్ మూన్ అనే ఆమె దిగంబరంగా పశ్చిమ బెర్లిన్‌కు చెందిన మైక్ స్టీనర్స్ గాలరీ పైభాగంలోని గోడలమీద చిత్రాలు గీస్తోందట. ఈ అమెరికా ఆర్టిస్టును చూడటానికి జనం విరగబడుతున్నారు.



—జయసూర్య పరకాల

అన్నీ కాగితాలూ దులిపేశారు. మాధవరావు ఆనందించాడు. గిరి ఆక్రోశించాడు. న్యాయం నోరుమూసుకొంది. ధర్మం చెరలోకి వెళ్ళింది. అశ్రుసిక్త నయనాలతో హాలునుంచి బయటికెళ్ళాడు గిరి. కానీ మాధవరావే గిరి పాంట్ జేబులో తెలియకుండా తన చేతితో స్లిప్ వేసి బయటికి తీశాడని యెవరికీ తెలియదు.



## స్వార్థం

గొబ్బూరి సర్వేశ్వరుడు

**చలి— ఎముకలు కొరికే చలి. హిమాలయాల గుండెల్లో కూడా యింతచలి వుండదేమో!**

గుడి అరుగున తాత మూల్గు వీధి చివరన కుక్క మొరుగుడు తప్ప వీధంతా సద్దుమణగి నిశ్శబ్దంగా ఉంది.

తాతకు వొంటిమీద చొక్కాలేదు అస్థి పంజరానికీ, అతనికీ అట్టే తేడా లేదు

ఒంట్లో బలం లేకున్నా జీవితంమీద ఆశ చావలేదు ముసలి పీనుగకు" తిట్టుకున్నాను.

నిశ్శబ్దంలో ప్రళయం చాటుతూన్న మూల్గులూ, మొరుగుడుకూ నిద్దర రావటంలేదు నాకు.

అయిష్టంగానే లేచి గుంచినీళ్ళు త్రాగి ప్రక్కమీదకు వాలాడు. ఇంతలో మూల్గు ఆగిపోయింది.

కిటికీ నుంచి తొంగి చూశాను. తాతకు దుప్పటి కప్పినట్టుంది. ఎవరి మనస్సో చీకట్లో మేల్కొంచినట్టుంది. చెడురు మల్లే మంచికీ కొదవ వుండదు - రెంటికీ కాపురమూ మనసులోనే అవటంచేత

తాత నన్ను లేపి "నువ్వు దేవుడివి బాబో....నీ తల్లి కడుపు సలగుండాలి. ప్రాణం తోడే చలిలో దుప్పటిచ్చి నాకు ప్రాణం పోశావు. నిజంగా నీవు దేవుడివి" అంటూ చేతులెత్తి దండం పెట్టాడు తాత.

నవ్వి వూరుకున్నాను. నేను దుప్పటీ కప్పలేదు!

పడుకున్నాను.

* * *

మళ్ళా తాత లేపాడు.

"ఏం దయ బాబూ నీది?.... ఇచ్చినట్టే ఇచ్చి దుప్పటి లాక్కున్నావే !"

"నేను దుప్పటి ఇవ్వాలేదు తీసుకోనూ లేదు తాతా" గట్టిగా అరిచాను.

చుట్టూ చూశాను.

మొత్తం అంతా కలే!